శ్రీరస్తు


శుభమస్తు

శ్రీ బాలాంబికాష్టకం

భావార్థముతో



అవిఘ్నమస్తు



సేకరణ: కిరణ్ టైప్ ఇనిస్టిట్యూట్, 41-1/8-13A,
గౌతమీనగర్, 3వ లైను, కృష్ణలంక, విజయవాడ-520 013.
https://madhirafamily.wordpress.com/



శ్రీ బాలాంబికాష్టకం - భావార్థముతో

01. వేలాతిలంఘ్యకరుణే విబుధేంద్రవంద్యే
లీలావినిర్మిత చరాచర హృన్నివాసే।
మాలాకిరీట మణికుండల మండితాంగే
బాలాంబికే మయి నిధేహి కృపాకటాక్షమ్॥

ఎల్లలు లేని కరుణా సముద్రురాలై, సమస్త దేవతలచే ఆరాధించబడుతూ, సకల ప్రాణుల హృదయములలో వసించే, సర్వాలంకరణభూషితురాలై, వజ్రములచే నిర్మితములైన కర్ణాభరణములను ధరించిన శ్రీ బాలాంబికా దేవిని తన కృపా కటాక్షాలను నాపై ప్రసరింప చేయవలసినదిగా ప్రార్థిస్తున్నాను.

02. కంజాసనాది-మణిమంజు-కిరీటకోటి-
ప్రత్యుప్తరత్న-రుచిరంజిత-పాదపద్మే।
మంజీరమంజుళ వినిర్జితహంసనాదే
బాలాంబికే మయి నిధేహి కృపాకటాక్షమ్॥

పద్మములో ఆసీనురాలై, ఆ పద్మములోని లక్షలాది రత్నములయొక్క కాంతిచే మెరిసి పోతున్న పాద పద్మములు కలదై, తన మధురమైన అందెల సవ్వడిచే రాజ హంసలను సైతము ఆకర్షించునది అయిన శ్రీ బాలాంబికా దేవిని తన కృపా కటాక్షాలను నాపై ప్రసరింప చేయవలసినదిగా ప్రార్థిస్తున్నాను.

03. ప్రాలేయ భాను కలికాకలితాతిరమ్యే
పాదాగ్రజావళి వినిర్జితమౌక్తికాభే।
ప్రాణేశ్వరి ప్రమథలోకపతేః ప్రగల్భే
బాలాంబికే మయి నిధేహి కృపాకటాక్షమ్॥

చంద్రుని నుండి స్రవించు అమృత ధారచే సౌందర్యంగా ప్రకాశిస్తూ, తన పాద పద్మములనుండి వెలువడుతున్న కాంతి, ముత్యముల కాంతిని తిరస్కరిస్తూ, ఈశ్వరుని జీవిత భాగస్వామినియై, అన్ని ప్రదేశములలోను వెలసి ఉన్న శ్రీ బాలాంబికా దేవిని తన కృపా కటాక్షాలను నాపై ప్రసరింప చేయవలసినదిగా ప్రార్థిస్తున్నాను.

04. జంఘాదిభిర్విజితచిత్తజతూణిభాగే
రంభాదిమార్దవ కరీంద్రకరోరుయుగ్మే।
శంపాశతాధికసముజ్జ్వలచేలలీలే
బాలాంబికే మయి నిధేహి కృపాకటాక్షమ్॥

మన్మధుని యొక్క బాణ ప్రభావమును తన పాదములచే జయించినది, తన ఊరు సౌందర్యముచే రంభ మొదలైన వారి సౌందర్యమును తిరస్కరించునది, వందలాది మెరుపుల కాంతిని మించిన కాంతి గల వస్త్రమును ధరించినది అయిన శ్రీ బాలాంబికా దేవిని తన కృపా కటాక్షాలను నాపై ప్రసరింప చేయవలసినదిగా ప్రార్థిస్తున్నాను.

05. మాణిక్యమౌక్తికవినిర్మిత మేఖలాఢ్యే
మాయావిలగ్న విలసన్మణి పట్టబంధే।
లోలంబరాజివిలసన్న వరోమజాలే
బాలాంబికే మయి నిధేహి కృపాకటాక్షమ్॥

నడుమునకు ముత్యములు, రత్నములతో కూడిన వడ్డాణమును ధరించినది, కనుబొమలపై ఉన్న రోమరాజితము, నల్లని తుమ్మెదల గుంపుగా భ్రమింపజేయునది అయిన శ్రీ బాలాంబికా దేవిని తన కృపా కటాక్షాలను నాపై ప్రసరింప చేయవలసినదిగా ప్రార్థిస్తున్నాను.

06. న్యగ్రోధపల్లవతలోదరనిమ్ననాభే
నిర్ధూతహారవిలసత్కుచచక్రవాకే।

నిష్కాదిమంజుమణిభూషణభూషితాంగే
బాలాంబికే మయి నిధేహి కృపాకటాక్షమ్॥

కటి మధ్యస్థమైన నాభి స్థానము మర్రి చెట్టు రెమ్మలను స్ఫురింపజేస్తూ, అందమైన కంఠమాలచే కప్పబడిన మాతృ స్థానములు కలదై, సర్వాంగములకు రత్నాభరణములచే అలంకరింపబడినదయిన శ్రీ బాలాంబికా దేవిని తన కృపా కటాక్షాలను నాపై ప్రసరింప చేయవలసినదిగా ప్రార్థిస్తున్నాను.

07. కందర్పచాప మదభంగ కృతాతిరమ్యే
భ్రూవల్లరీ వివిధచేష్టిత రమ్యమానే।
కందర్ప సోదర సమాకృతి ఫాలదేశే
బాలాంబికే మయి నిధేహి కృపాకటాక్షమ్॥

మన్మథుని ధనుస్సును తిరస్కరించు సౌందర్యము కలది, అద్భుతమైన కనుబొమలచే ప్రకాశించునది, కందర్పుని ఫాల భాగమును మించిన సౌందర్యముతో ప్రకాశించే శ్రీ బాలాంబికాదేవిని తన కృపా కటాక్షాలను నాపై ప్రసరింప చేయవలసినదిగా ప్రార్థిస్తున్నాను.

08. ముక్తావలీవిలస దూర్జి(ర్మి)తకంబుకంఠే
మందస్మితానన వినిర్జి(ర్మి)త చంద్రబింబే।
భక్తేష్టదాననిరతామృతపూర్ణదృష్టే
బాలాంబికే మయి నిధేహి కృపాకటాక్షమ్॥

ముత్యముల హారముచే ప్రకాశించే శంఖము వంటి కంఠముతో శోభిస్తూ, ముఖమున తన చల్లని చిరునవ్వుతో శీతలమైన చంద్రకాంతిని తిరస్కరిస్తూ, భక్తుల కోరికల నీడేర్చే శ్రీ బాలాంబికా దేవిని తన కృపా కటాక్షాలను నాపై ప్రసరింప చేయవలసినదిగా ప్రార్థిస్తున్నాను.

Kiron Type Institute
కిరణ్ టైప్ ఇన్‌స్టిట్యూట్

09. కర్ణావలంబి మణికుండల గండభాగే
కర్ణాంతదీర్ఘ నవనీరజ పత్రనేత్రే।
స్వర్ణాయకాది మణి(గుణ)మౌక్తిక శోభినాసే
బాలాంబికే మయి నిధేహి కృపాకటాక్షమ్॥

విలువైన మణులతో కర్ణములనుండి బుగ్గల వరకు వేలాడే కర్ణాభరణములు కలది, పద్మముల రేకుల వంటి ఆకర్ణ దీర్ఘ నయనములు కలది, ముత్యము కలిగిన ముక్కెరచే శోభించు నాసిక కలది అయిన శ్రీ బాలాంబికా దేవిని తన కృపా కటాక్షాలను నాపై ప్రసరింప చేయవలసినదిగా ప్రార్థిస్తున్నాను.

10. లోలంబరాజి లలితాలకజాలశోభే
మల్లీనవీన కలికానవ కుందజాలే।
భాలేందుమంజుల కిరీటవిరాజమానే।
బాలాంబికే మయి నిధేహి కృపాకటాక్షమ్॥

తన కురుల అల్లికా సౌందర్యముచే ముగ్ధస్వరూపిణియై, మల్లె మొగ్గలు, మల్లె పూలచే అలంకరింపబడిన కేశ సంపద కలదై, అర్థ చంద్రుని ఫాలభాగమున తిలకముగా ధరించినదైన శ్రీ బాలాంబికా దేవిని తన కృపా కటాక్షాలను నాపై ప్రసరింప చేయవలసినదిగా ప్రార్థిస్తున్నాను.

11. బాలాంబికే మహారాజ్ఞీ వైద్యనాథప్రియేశ్వరీ।
పాహి మామంబ కృపయా త్వత్పాదం శరణం గతః॥

శ్రీ వైద్యనాధుని ప్రియమైన మహారాణి అయిన శ్రీ బాలాంబికా దేవిని నన్ను రక్షించవలసినదిగా పాదములను పట్టి ప్రార్థిస్తున్నాను.

– – ఇతి స్కాందే వైద్యనాథమాహాత్మ్యే " శ్రీ బాలాంబికాష్టకం " సంపూర్ణమ్ – –

– – – === – – –

వైదీశ్వరన్ కోయిల్, తమిళనాడు లోని వైద్యనాథ స్వామి పట్టమహిషి బాలాంబికా దేవిని ఉద్దేశించిన శ్రీ బాలామ్బికాష్టకమ్

శ్రీ బాలాంబికాష్టకం(2)

01. నతోఽస్మి తే దేవి సుపాదపఙ్కజం
మురాసురేన్ద్రై రభివన్దితం సదా।
పరాత్పరం చారుతరం సుమఙ్గలం
వేదార్థ-వేద్యం మమకార్య-సిద్ధయే॥

02. వేదైకవన్ద్యం భువనస్య మాతరం
సమస్త-కల్యాణ-గుణాభిరామకామ్।
భక్తార్థదం భక్తజనాభివన్ద్యాం
బాలామ్బికాం బాలకలాం నతోఽస్మి॥

03. సౌవర్ణ-చిత్రాభరణాఙ్చ గౌరీం
ప్రఫుల్ల రక్తోత్పల-భూషితాఙ్గీమ్।
నీలాలకాం నీలగల-ప్రియాఙ్చ
బాలామ్బికాం బాలకలాం నతోఽస్మి॥

04. సౌవర్ణ-వర్ణాకృతి-దివ్య-వస్త్రాం
సౌవర్ణ-రత్నాఞ్చిత దివ్యకాఞ్చీమ్।
నిమ్బాటవీ-నాథ-మనఃప్రహృష్టాం
బాలామ్బికాం బాలకలాం నతోఽస్మి॥

05. స్రగ్-చన్దనాలఙ్కృత-దివ్యదేహాం
హారిద్రసచ్చూర్ణ విరాజితాఙ్గీమ్।
వైచిత్ర-కోటీర విభూషితాఙ్గీం
బాలామ్బికాం బాలకలాం నతోఽస్మి॥

06. వైచిత్ర-ముక్తామణి విద్రుమాణాం
స్రగ్భిస్సదారాజిత గౌరవర్ణామ్।
చతుర్భుజాం చారు-విచిత్ర-రూపాం
బాలామ్బికాం బాలకలాం నతోఽస్మి॥

07. క్వణత్-సుమఞ్జీర-రవాభిరామాం
సమస్త-హృన్మణ్డల-మధ్య-పీఠామ్।
వైద్యేశ్వరీం వైద్యపతి-ప్రియాఞ్చ
బాలామ్బికాం బాలకలాం నతోఽస్మి॥

08. బ్రహ్మేన్ద్ర-విష్ణ్వర్క-నిశీశ-పూర్వ
గీర్వాణ-వర్యార్చిత దివ్య-దేహామ్।
జ్యోతిర్మయాం జ్ఞానద-దివ్య-రూపాం
బాలామ్బికాం బాలకలాం నతోఽస్మి॥

09. బాలామ్బికా స్తోత్రమతీవ పుణ్యం
భక్తేష్టదఞ్చేన్-మనుజః ప్రభాతే।
భక్త్యా పఠేత్ ప్రాబలార్థ-సిద్ధం
ప్రాప్నోతి సద్యస్సకలేష్టకామాన్।

– – – === – – –



(ఎక్కడైనా తప్పులు ఉంటే సహృదయంతో తెలియజేయవలసినదిగా మనవి. –944 044 9650, 994 994 1430)